సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 28 జూన్ 2024 పేజీలు 9


## గోల్కొండ బోనాల ఏర్పాట్లపై

# మంత్రుల ప్రత్యేక సమావేశం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గోల్కొండ కోటలోగల శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహారించి పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదా,ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశాలను తు.చ. తప్పకుండా పాటించి,ఆషాడ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆషాడ బోనాల జాతర నిర్వహణ ఏర్పాట్లపై బేగంపేట్‌లోని హరిత ప్లాజాలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి,రాష్ట్ర డి.జి.పి. రవి గుప్తా,దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్,పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్,దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంత్‌రావు, బల్దియా కమీషనర్ అమ్రపాలి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణారావుతోపాటు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు,ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బోనాల పండుగ నిర్వహణలో బల్దియాది కీలక పాత్ర అని మంత్రి సురేఖ తెలిపారు. మిగతా 2లో

# నాడు కూల్చారు.... నేడు కట్టిస్తున్నారు

- సర్కిల్ 18లో టౌన్ ప్లానింగ్ అధికారి లీలలు
- నోటీసులు ఇస్తారు ముడుపులు... తీసుకుంటారు




ఖైరతాబాద్, మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణాలతో సర్కిల్ 18 నిండిపోతున్నాయి. ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. అడిగేవాడు లేదని భవన నిర్మాణదారులు జిహెచ్‌ఎంసికి ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండానే అక్ర మంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. కంచె చేను మేసినట్టు ... టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు తీసుకొని చూసి చూడనట్టు పోతున్నారని పలువురు ఆరోపణలుచేస్తున్నారు.

ముఖ్యంగా జిహెచ్‌ఎంసికి గుండెకాయ లాంటి సర్కిల్ 18 లో అక్రమ నిర్మాణాల వెనుక సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోకుండా తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి అందిన కాడికి దండుకున్నట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకు వచ్చినా వాటిని తమ చుట్టాలుగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మలుచుకుంటున్నారు. మిగతా 2లో

## అధికారులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద

# సమీక్ష సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి ఫ్లైఓవర్, బాచుపల్లి – బౌరంపేట్, బహదూర్ పల్లి – కొంపల్లి రోడ్డు విస్తరణ పనులపై హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

అధికారులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద

# సమీక్ష సమావేశం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 3.97 కోట్ల రూపాయలతో శంకుస్థాపన జరిగి నేటికీ పూర్తి కానీ బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి మల్లంపేట వరకు 1.64 కోట్ల రూపాయలతో 1.20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను, మల్లంపేట్ నుంచి బౌరంపేట వరకు 2.07 కోట్ల రూపాయలతో సుమారు 4.80 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు, గండి మైసమ్మ నుంచి బహదూర్ పల్లి వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్, కరెంటు పోల్ షిఫ్టింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దీంతోపాటు మియాపూర్ నుంచి గండి మైసమ్మ వరకు గల 13.3 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా 1.50 కిలోమీటర్లు, కొంపల్లి - బహదూర్ పల్లి 7 కిలోమీటర్ల మార్గంలో సుమారు 5.74 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు పనుల్లో గల 2.8 కిలోమీటర్ల అటవీ శాఖ భూములకు అనుమతి తీసుకోని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసుఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాడు కూల్చారు.... నేడు కట్టిస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి...**జిహెచ్ఎంసి ఖజానాకు దెబ్బ కొడుతున్న అక్రమ నిర్మాణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారి భారీగానే ముడుపులు తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకోవాల్సిన అధికారులు భవన నిర్మాణదారులతో కుమ్మక్కవుతుండడంతో సర్కిల్ 18 లో అక్రమ నిర్మాణాలు హద్దు లేకుండా నిర్మిస్తున్నారు. గత మూడు నెలల క్రితం జూబ్లీహిల్స్ లోని తాజమహల్ హోటల్ పక్కన ఓ వ్యాపారి నిర్మాణ సముదాయంలో జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణం పై నగర ప్రథమ పౌరురాలు ఫిర్యాదు రావడంతో సదర్ భవనాన్ని తొలగించాలని సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అధికారికి ఆదేశించడంతో ఏదో హడావుడిగా వెళ్లి నాలుగు రంధ్రాలను పెట్టి వచ్చారు. వెంటనే పార్లమెంటు ఎన్నికలు రావడంతో సదరు భవన యజమాని సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారికి కలిసి భారీగా ముడుపులు అందజేయడంతో తిరిగి సదరు స్థలంలో యదేచ్ఛగా వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం వెనక సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి హస్తం ఉన్నట్టు తెలుస్తుంది. నోటీసులు ఇచ్చేది వీరే... తూతూ మంత్రంగా కూల్చేది వీరే వీరి చేష్టలకు ఉన్నత అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. కూల్చేది వీరే కట్టిచ్చేది వీరే టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై జిహెచ్ఎంసి ఉద్యోగులే ఆశ్చర్యపోతున్నారు. సదరు సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అధికారిపై ఇప్పటికే ఫిర్యాదులు వెళ్లినట్టు సమాచారం. ఇటీవలే జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు వెళ్లడంతో చర్యలు తీసుకునే సమయంలోనే సదరు జోనల్ కమిషనర్ బదిలీ అయి వెళ్లారు. దీనితో సదరు అధికారి నన్ను ఎవరు ఏమి చేయలేదన్న ధీమాతో నోటీసులు ఇస్తూ బహిరంగంగానే బేరాలు చేస్తున్నట్లు కిందిస్థాయి ఉద్యోగులు మీడియాకు పేర్కొన్న గమనార్హం. ఇలాంటి అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే జిహెచ్ఎంసి ఖజానాకి లక్షల్లో కాదు కోట్లలో నష్టం వాటిల్లే అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

- ఎన్నాళ్లు సెలవుల్లో సెక్షన్ అధికారి...!?

సర్కిల్ 18 సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న విశాల్ గత కొంతకాలంగా ఆరోగ్యపరమైన సమస్యలు రావడంతో దీర్ఘకాలంగా సెలవు పెట్టడంతో సర్కిల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. ఇంచార్జ్ సెక్షన్ అధికారి లేకపోవడంతో అక్కడ పనిచేస్తున్న ఇద్దరు చైన్ మాన్ లు అక్రమ నిర్మాణాల నుంచి అందినంత దండుకుంటున్నట్లు సమాచారం. వీరికి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధికారులు దీర్ఘకాలంగా సెలవులో ఉన్న సెక్షన్ అధికారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో వీరిది ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది.

కొత్త జోనల్ కమిషనర్ అయినా చర్యలు తీసుకుంటాడా...!

ఇటీవలే ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి అక్రమాలకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకుంటాడా వేచి చూడాలి. బుధవారం రోజున సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారిపై జోనల్ కమిషనర్ కి ఫిర్యాదులు వచ్చాయి. సదరు అధికారిపై మీడియాలో కూడా కథనాలు వస్తుండడంతో జోనల్ కమిషనర్ చర్యలు తీసుకుంటాడా లేదా అన్నది వేచి చూడాలి.

# గోల్కొండ బోనాల ఏర్పాట్లపై మంత్రుల ప్రత్యేక సమావేశం





**మొదటిపేజీ తరువాయి...** సానిటేషన్,ఫాగింగ్,పార్కింగ్ స్థలాలు,రోడ్ల నిర్వహణ,మహిళలకు ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటువంటి ఎన్నో కార్యక్రమాలను బల్దియా ప్రణాళికబద్ధంగా సమన్వయం చేసుకూంటా సాగల్సి ఉందన్నారు. జలమండలి అధికారులు దేవాలయాలకు వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరును అందజేయడమేగాక, మురుగునీటి నిర్వహణలో శ్రద్ధను కనబరచాలని మంత్రి సూచించారు. భక్తులు వరుసక్రమంలో దైవ దర్శనం చేసుకునేలా,వరుసలను ఏవరుకూడా అతిక్రమించకుండా తగిన ఏత్తులో బారికేడ్లను ఏర్పాటు చేయాలని మార్గ నిర్దేశనం చేశారు. పోలీస్ శాఖ బాంబు స్క్వాడ్లతో నిరంతరం చెకింగ్ చేస్తూ,మఫ్టీ పోలీసులతో నిరంతరం నిఘాను చేపడుతూ, లా అండ్ ఆర్డర్ను పకడ్బందిగా అమలు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అనుక్షణం పర్యవేక్షించాలని అధికారులను మంత్రి సూచించారు. అగ్ని మాపక శాఖ తమ సిబ్బందితోపాటు వాలంటీర్లను ఏంపిక చేసుకునివారికి తగిన శిక్షణిచ్చి, దేవాలయాలవద్ద వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య శాఖ అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్. నిచ్చేలా దేవాలయాలవద్ద సేవలందిస్తున్న ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. వృద్ధులు, వికలాంగులకు దైవ దర్శనం కల్పించేందుకు బ్యాటరీ వాహనాలను వినియోగించాలని అధికారులను ఆమె ఆదేశించారు. దేవాలయాలు,బస్ స్టాప్లలో పాలిచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా లాక్టేషన్ గదులను తప్పక ఏర్పాటు చేయాలని మంత్రి వివరించారు. దూర ప్రాంతాలనుంచి ప్రయాణాలు చేసి,వచ్చి దైవ దర్శనంకోసం లైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితుల నేపథ్యంలో చిన్న పిల్లలు ఆలసిపోకుండా వారికి బాలామృతం వంటి పోషక ఆహారాన్ని అందించేందుకుగాను అంగన్వాడి టీచర్లకు తగిన బాధ్యతలు అప్పగించాలన్నారు. వాటంటీర్లను భక్తులు సులభంగా గుర్తు పట్టేందుకుగాను వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ను కేటాయించాలన్నారు. తెలంగాణ దేవాదాయ శాఖ అధ్యాత్మిక,భక్తి సంబంధమైన ప్రసారాలకోసం ప్రత్యేకంగా ఛానెల్ను తెచ్చే దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఆషాడ మాస బోనాల జాతరను గ్రంథస్తం చేయడంతోపాటు డాక్యుమెంటరీని రూపొందించాలని,సినిమా థియేటర్స్లో బోనాల జాతరపై ప్రత్యేకంగా అడ్వర్టయిజ్మెంట్ లను ప్రసారం చేసేదిశగా సినీ పరిశ్రమతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. బోనాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలును అదనంగా సర్వీసులను నడపడంతోపాటు రాత్రి సమయాన్ని పొడిగించాలన్నారు. అమ్మవారి ఘటం ఊరేగింపు నిమిత్తం కర్ణాటక రాష్ట్రంనుంచి తెప్పిస్తున్న ఏనుగు (రూపవతి) రవాణా ఏంతవరకు వచ్చిందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. జాతరలో వినియోగించుకునే సమయంలో ఏనుగును ప్రశాంతంగా ఉంచాలని,తగిన విశ్రాంతిని ఇవ్వాలని అటవీ శాఖ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు. బోనాల జాతరను శోభాయమానంగా తీర్చిదిద్దటంలో సాంస్కృతిక శాఖది ప్రత్యేక పాత్ర ఉంటుందని,జాతర సందర్భంగా చేపట్టే సాంస్కృతిక ప్రదర్శలనపై మంతి ఆరా తీశారు. జానపద కళలను బతికించాలని మంత్రి కొండా సురేఖ సాంస్కృతిక శాఖను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు,చప్పట్లతో మంత్రి కొండా సురేఖకు మద్దతు పలికారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లోను,అమెరికా,కెనడా,యు.కె.,ఆస్ట్రేలియా దేశాల్లో జరుగుతున్న బోనాల జాతర ఉత్సవాల గురించి మంత్రి సురేఖ అధికారులనుంచి సమాచారాన్ని సేకరించారు. తనతోపాటు మహిళా అధికారులు,ఈ బోనాల ఉత్సవాల్లో పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని,అధికారులను ఆమె సూచించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రస్తావిస్తూ ఉచిత బస్సు పథకంతో మగాళ్ళకు బస్సుల్లో సీట్లే దొరకటంలేదని,ఇక విమానాలనుకూడ విడిచిపెట్టరా అని నవ్వుతూ ప్రశ్నించారు. దీంతో మంత్రి సురేఖ తగ్గేదే లేదు అనడంతో సమావేశంలో నవ్వులు విరబూశాయి. మహిళలు తమ ప్రతిభా పాటవాలను చాటుతూ అంతర్జాతీయంగా సత్తా చాటుతున్నారని,రాబోయేది మహిళల రాజ్యమేనని మంత్రి సురేఖ సమావేశాన్ని ఉద్దేశించి అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేవాలయాల నిర్వాహకుల భాగస్వామ్యంతో బోనాలను హైదరాబాద్ సంస్కృతిని ప్రపంచానికి చాటేలా ఘనంగా బోనాలు నిర్వహించాలని,అమ్మవారి ప్రసాదంకూడ ఎంతో శుభ్రతగా,మంచి శుచిగా ఉండాలని,నాణ్యమైన తాగునీటిని భక్తులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,దేవాలయాల చైర్మన్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 5.1 లక్షల పాలసీ హెూల్డర్లకు ప్రయోజనం చేకూర్చేలా

### రూ. 346 కోట్ల బోనస్ ప్రకటించిన ఆర్ఎన్ఎల్ఐసి



హైదరాబాద్, మేజర్ న్యూస్: రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం 24లో పార్టిసిపేటింగ్ పాలసీదారుల కు సంబంధించి మొత్తం రూ.346 కోట్ల బోనస్గా ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 24 లో కింది వాటిని సాధించడం ద్వారా కంపెనీ పటిష్ఠ ఆర్థిక పని తీరును ప్రదర్శించింది. విక్రయించిన కొత్త పాలసీల సంఖ్యలో 22% వృద్ధి. ఇండివిజువల్ న్యూ బిజినెస్ ప్రీమియంలో 10% వృద్ధి, ఏయూఎంలో 16% వృద్ధి , 13వ నెల పర్ సిస్టెన్సీ 82.5% కంపెనీ రూ. 198 కోట్ల మేరకు పన్నుకు ముందు లాభం ప్రకటించింది. ఇది ఆర్థిక సంవత్సరం 23 కంటే 84% వృద్ధిని సూచిస్తుంది.

మార్చి 31, 2024 నాటికి అన్ని అర్హత కలిగిన పార్టిసిపేటింగ్ పాలసీలు ఈ బోనస్ డిక్లరేషన్ నుండి ప్రయోజనం పొం దాయి. కంపెనీ గత 23 సంవత్సరాలుగా స్థిరంగా బోనస్లను ప్రకటిస్తోంది. ఇది పాలసీదారులు క్రమం తప్పకుండా తమ ప్రీమియంలను చెల్లించడానికి, పాలసీ వ్యవధి అంతటా పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, కంపెనీ డిజిటల్ పరివర్తన ద్వారా కస్టమర్ ఆనందం, పంపిణీదారుల సంతృప్తి, ఉద్యోగుల నిమగ్నతపై దృష్టి సారించింది" అని అన్నారు.

అత్యుత్తమ కస్టమర్ విలువను అందించడంపై దృష్టి సారించి, కంపెనీ ఇటీవల రిలయన్స్ నిప్పన్ లైఫ్ స్మార్ట్ టోటల్ అడ్వాంటేజ్ రిటర్న్ అనే కొత్త పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్ ను ప్రారంభించింది. ఇది రెండో ఆదాయం, పిల్లల విద్య, పదవీ విరమణ లేదా వారసత్వ సంపద సృష్టి వంటి అనేక జీవిత దశ పరిష్కారాలను అందిస్తుంది

### బల్దియా కమిషనర్-జల మండలి ఎం.డి.-విద్యుత్ ఎం.డి.లను కలిసి సమస్యలను వివరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబల్దియా కమీషన్గా నూతనంగా నియమితులైన అమ్రాపాలినికల్సి ప్రత్యేకగా అభినందనలు తెలియజేసి, కార్వాన్ నియోజకవర్గంలో నెలకున్న సమస్యలను వివరించారు. అనంతరం ఆయన విద్యుత్ శాఖ ఏం.డి.ముషారఫ్,జలమండలి ఎం.డి.,ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతిని గురువారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ మర్యాద పూర్వకంగాకల్సి తన నియోజకవర్గంలో పెండింగ్లోనున్న సమస్యలతోపాటు నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులకు తగినంత మేరకు నిధులను మంజూరు చేయాలని వారికి విన్నవించారు. అందుకు సంబంధిత ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన చెప్పారు.

# సత్కారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ 320ఏ ఆధ్వర్యంలో సీ సీ ఎల్ ల్లో అన్నదానం నిర్వహించారు.డీజీ రమేష్ దాత ను సత్కరించారు.అరవింద్ రవీందర్ పీ.జ య కుమార్ సోమ సుందర్ రమణ అన్నదానం నిర్వహించారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీలో విద్యుత్ అధికారుల సర్వే

- కాలనీలో సమస్యలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు
- సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వైదేహినగర్ నార్త్ కాలనీలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలోని పలు విద్యుత్ సమస్యలను అసోసియేషన్ సభ్యులు వారికి తెలిపారు. సానుకూలంగా స్పందించిన అధికారులు సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన అధికారులకు కాలనీ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు పోగుల రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఎస్.ఇ కరుణాకర్‌బాబు, చంపాపేట్ డి.ఇ సురేష్, ఎ.డి.ఇ రాజేందర్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎ.ఇ రణధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన టి.ఎన్.జి.ఓ.,టి.జి.ఓ. నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యోగుల జే.ఏ.సి.ఆధ్వర్యంలో గురువారం టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,టి.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావులు ప్రత్యేకంగాకల్సి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్‌లకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని,కాంట్రూబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రుద్దచేసి,పాత పెన్షన్ విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని వారు కేంద్ర మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకటేశ్వర్లు,ముత్యాల సత్యనారాయణగౌడ్,టి.జి.ఓ. రంగారెడ్డి జిల్లా నాయకులు రామారావు,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌నుకల్సిన టి.ఎన్.జి.ఓ.,టి.జి.ఓ. నేతలు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ఆదాయ పన్ను పరిధిని పెంచాలని, సి.పి.ఎస్.ను రద్దు చేయాలంటూ తెలం గాణ ఉద్యోగుల జే.ఏ.సి. త రపున న్యూఢిల్లీలో మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను,ప్రత్యేకంగా టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,టి.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావులుకల్సి తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి,భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడిగారితో చర్చించి తమ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకొవాలంటూ ఆయనకు ప్రత్యేకంగా వినతిపత్రం అందజేసి విన్నవించారు. అందుకు ఆయన స్పందించి, తనవంతు సహాయం తెలంగాణ ఉద్యోగ జే.ఏ.సి.కి అందజేస్తానని ఆయన తగిన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం నేతలను సత్కరించిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు గడ్డం జ్ఞానేశ్వర్ కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీలను తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు ప్రత్యేకంగా కేంద్ర సంఘం కార్యాలయానికివెళ్ళి వారిని మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం జ్ఞానేశ్వర్,కొండూరు గంగాధర్‌లు మాట్లాడుతూ టి.ఎన్.జి.ఓ. కేంద్రం సంఘం,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రం సంఘాలమధ్య అన్నదమ్ముల అనుబంధం ముడిపడి ఉందన్నారు.టి.ఎన్.జి.ఓ. కేంద్రం సంఘం తీసుకునే నిర్ణయానికి,ఉద్యోగుల సమస్యలపై చేపట్టే ఉధ్యమానికి తమ యూనియన్ తరపున పూర్తి మద్ధతు ఉంటుందన్నారు. ఉద్యోగుల కార్యచరణతోనే తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్నామని,తెలంగాణ ఉధ్యమంలో టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం,తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం ఎంతో కీలక పాత్ర పోషించిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావు, హైదరాబాద్ జిల్లా నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,లక్ష్మణ్,జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొని,టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం నేతలను ఘనంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ కొత్త పుంతలు తొక్కుతుంది

### సహారా రోడ్డులో ధరణి రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలో రియల్ ఎస్టేట్ రంగం కొత్త పుంతలు తొక్కుతుందని ప్రభుత్వ ఛీఫ్ విప్ బీర్ల ఐలయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్ సహారారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ధరణి రియల్లర్స్ అండ్ ప్రాపర్టీ కార్యాలయాన్ని బీర్ల ఐలయ్య ముఖ్య అతధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రియల్ ఎస్టేట్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇలాంటి అవినీతి అక్రమాలు లేకుండా ప్రజలకు సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో కోటి ఆశలతో ముందడుగు వేస్తున్న ధరణి రియల్ రియల్టర్స్ అండ్ డెవలపర్స్ యాజమాన్యం నమ్మకంతో మంచి వ్యాపారం చేస్తు రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి దశలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేష్, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, ధరణి రియల్ ఎస్టేట్ ప్రాపర్టీస్ అధినేత కాంబే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంచిన వాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ సభ్యులు

### సమాజ సేవలో వాసవి క్లబ్ అగ్రభాగంలో ఉంటుంది అల్లాడి పరమేశ్వర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం పేదలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రశాంత్‌నగర్ వనిత చార్టెడ్ ప్రసిడెంట్ శివ నీరజ కుమారుడు సాయి ధీరజ్ పుట్టిన రోజు సందర్భంగా వాసవి వనితా క్లబ్ ప్రశాంత్‌నగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న పేదలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె.సి.జి.ఎఫ్ వైస్ గవర్నర్ అల్లాడి పరమేశ్వర్, ఆర్.ఎస్ నరసింహులు, డిస్ట్రిక్ ఇన్‌చార్జ్ కొత్త మాసు రమేష్, క్లబ్ సభ్యులు హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భగా పరమేశ్వర్ సమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో మంచి సమాజ నిర్మాణం సాగుతుందన్నారు. సమాజ సేవ అంటేనే వాసవి క్లబ్ గుర్తుకు వస్తుందని అంతటి పేరు గాంచిన వాసవి క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వాసవి వనితా ప్రశాంత్‌నగర్ క్లబ్ వారు రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. వనితా క్లబ్ వారు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ సూచించారు. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వాసవి క్లబ్ వనిత ప్రశాంత్‌నగర్ అధ్యక్షురాలు సత్య శ్రీ తెలిపారు.

## గ్రంథాలయాల ఉద్యోగసంఘాల నేత 'శాగంటి అయోధ్య'కు వట్టికోట ఆళ్వారు స్వామి స్మారక ప్రతిభాపురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఈనె ల 30న కామన్‌డయాస్ సంస్థ చే గ్రంథాలయ ఉద్యోగసంఘాల నేత శాగంటి అయోధ్యకు తెలంగాణలో గ్రంథాల యోద్యమ నేత 'వట్టికోట ఆళ్వారుస్వామి స్మారక ప్రతిభా పురస్కారం' ప్రదానం చేయనున్నారు. ఈమేరకు శాగంటి అయోధ్య మేజర్‌న్యూస్‌తో తన జీవన ప్రస్థానాన్ని వివరించారు-తిరుమలగిరి మండలం అనంతారం గ్రామం, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో శాగంటి అయోధ్య 26జన వరి 1967న జన్మించారు. వీరి తల్లిదండ్రులు శాగంటి రామ్‌మలయ్య-సూరమ్మ.విద్యార్హతలు బీఎస్సీ, బాచులర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ శాగంటి అయోధ్య. 11జూన్ 1993న ఇబ్రహీంపట్నం సమీపంలోని మంచాల శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా ఉద్యోగబాధ్యతలు మొదలు పెట్టారు. నగరంలోని తిలక్‌నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ గ్రంథాలయాల్లో పనిచేసారు. ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్ 1 లైబ్రేరియన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు శాగంటి అయోధ్య. అయోధ్య సతీమణి మణెమ్మ .మంచాల గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి మరో 2 జిల్లా గ్రంథాలయభవనాల నిర్మాణానికి కృషిచేసారు. మంచాల, ఇబ్రహీంపట్నం, సికింద్రాబాద్ గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేసారు. ఖైరతాబాద్ గ్రంథాలయ లైబ్రేరియన్ గా ఉన్నప్పుడు గ్రంథాలయంలో విద్యుదీకరణ పనులను పూర్తిచేయించారు.తిలక్‌నగర్ లైబ్రరీ అభివృద్ధికి క్రియాశీలకంగా పనిచేసారు. లైబ్రేరియన్ గ్రేడ్3గా గ్రంథాలయసంస్థలో చేరిన అయోధ్య నేడు గ్రేడ్ 1 లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నారు. 3కోట్లకు పైగా నిధులతో సికింద్రాబాద్ కేంద్ర గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి గొప్ప కృషిచేసారు శాగంటి అయోధ్య. తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా నేడు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయసంస్థ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారు అయోధ్య. 2007-14నుండి ఉద్యోగసంఘానికి కార్యదర్శిగా పనిచేసారు. 2015 నుండి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.గ్రంథాలయ ఉద్యోగసంఘాల నేతగా ఒకేసారి 30మంది ఉద్యోగుల ప్రమోషన్ల వచ్చేలా కృషిచేసారు. తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీవో ఇచ్చిన పిలుపుమేరకు పలు ఉద్యమాల్లో క్రియాశీలకంగా గ్రంథాలయ ఉద్యోగులు పాల్గొనేలా విశేష కృషిచేసారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తెలంగాణ గ్రంథాలయ ఉద్యోగుల పోరాటం ఓ మైలురాయిగా నిలిచిందని చెప్పవచ్చు. ఎంఆర్‌పీఎస్ ఉద్యమంలో పనిచేసారు. మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్‌కు జాతీయ నాయకులుగా పనిచేస్తున్నారు శాగంటి అయోధ్య. 1982నుండే విద్యార్థినేతగా జూనియర్ ,డిగ్రీకాలేజీల్లో ఉద్యమాలు చేసారు. హైస్కూల్,కాలేజీ విద్య అంతా సంక్షేమ హాస్టల్స్‌లో ఉండి చదువుకోవడమే గాక తాను ఎదిగిన సంక్షేమ హాస్టల్స్, గురుకుల హాస్టల్స్ సంక్షేమానికి , వాటి మెరుగుదలకు. పేద విద్యార్థులకు గురుకుల సంక్షేమ హాస్టల్స్ అందుబాటులో ఉండేలా విద్యార్థిఉద్యమాలు చేసారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పలు కళాశాలలు, క్యాంపస్ హాస్టల్స్ అభివృద్ధికి విద్యార్థినేతగా పలు ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేసారు శాగంటి అయోధ్య. 2003 'దళిత రత్న' అవార్డును అంబేద్కర్‌జయంతి ఉత్సవాల్లో అందుకున్నారు శాగంటి అయోధ్య. జిల్లాకు ఒక గురుకుల హాస్టల్ ఉండాలనే డిమాండ్‌తో 1986-87లో చేసిన విద్యార్థిఉద్యమాలు నేడు సఫలమయ్యాయని ఇలా ఎన్నో విద్యార్థి ఉద్యమాలు, గ్రంథాలయ సంస్థ ఉద్యమాలు, సామాజిక ఉద్యమాల ప్రభావంతో ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు.కుటుంబంలో తన అన్నయ్య శాగంటి సోమయ్య ఆర్టీసీ ఉద్యోగం సంపాధించి తనకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. పలు విద్యార్థియువజన ఉద్యమాల స్ఫూర్తి ఇప్పటికీ తన చైతన్యానికి భూమికగా పనిచేస్తున్నాయని శాగంటి అయోధ్యపేర్కొన్నారు. విలువలతో కూడిన కృషితో జీవన పయనం,ఉద్యోగ ప్రస్థానం సాగుతుందని శాగంటి అయోధ్య పేర్కొన్నారు.గమ్యాల సాధనకు ధైర్యమే పెట్టుబడి , విజ్ఞానమే కీలకమని, ఇవి గొప్ప ఆయుధాలని, సంపద సృష్టి తో కలుపుకుని జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలని శాగంటి అయోధ్య సందేశమిచ్చారు.

# వర్షపు నీరు నిలువకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వర్షపు నీరు నిలువకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని మేయర్ కోలన్ నిలగోపాల్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకృష్ణారావుతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పెండింగ్, అభివృద్ధి పనులపై, అదే విధంగా వర్షా కాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన తగు చర్యలు వంటి కీలక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అటెండర్లకు యూనిఫామ్స్ ను మేయర్, కమిషనర్ చేతుల మీదుగా అధికారులతో కలిసి వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సీనియర్ సిటిజన్స్ సేవలు ఎంతో అవసరం

### సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను సత్కరించిన వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన వైదేహినగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యర్శులు ఎన్. రామక్రిష్ణ, పి. కృష్ణారావులను వైదేహినగర్ నార్త్ ఓన ర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోగుల రాంబాబు, బి. రాజేందర్రెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వైదేహినగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్కు తమ సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయన్నారు. ఈ అసోసియేషన్లో 60 సంవత్సరాలునిండిన సీనియర్ సిటిజన్స్ అందరూ సభ్యులుగా చేరి అసోసియేషన్ యొక్క సేవలను వినియోగించుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ తమ అనుభవాలను నేటి యువతకు తెలియజేస్తు మంచి సమాజ నిర్మాణానికి తగిన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, వెంకయ్య, ప్రకాష్బాబు, శ్రీనివాసులు, భట్టార్, నార్త్ అసోసియేషన్ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి లో రూ.30.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను,రాజీవ్ నగర్ లో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను గురువారం కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంత నాయక్, సీనియర్ నాయకులు,శ్రీనివాస్, ప్రభాకర్, మురగ, మన్నేరమేష్,రంగస్వామి, చిన్న శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మల్లేష్,గోపన్ పల్లి ,రాజీవ్ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ ప్రశ్న పత్రాలు లీకేజ్ చేసినవారిని శిక్షించాలి



అల్లాపూర్, మేజర్ న్యూస్ :నీట్ పేపర్ ప్రశ్న పత్రాలు లీకేజ్ చేసినవారిని బహిరంగంగా ఉరి తీయాలని లోక్ సత్తా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి వంశీ ప్రసాద్ డిమాండ్ చేసారు. నీట్ పేపర్ లీకేజ్ విద్యార్థులతో చెలగాటమొక్కటే కాదు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారాని అందుకే నిందితులని కఠినంగా శిక్షించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సుంకన్న మాట్లాడుతూ బీజేపీ పార్టీ నిర్లక్ష్యం వల్ల ఈ తప్పులు జరుగుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వంశీప్రసాద్ , సుంకన్న , సుబ్రహ్మణ్యం , జనార్ధన్ , కుర్మయ్య , శివ , మహేష్ , బాలరాజు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేసిన మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, ప్రజాప్రతినిధులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో గురువారం కార్మికులకు వర్షా కాలం దృష్ట్యా వారి భద్రతకు రెయిన్ కోర్ట్స్, బూట్లు, సబ్బులు, యూనిఫామ్స్, కొబ్బరి నూనె, టార్చ్ లైట్, టవల్ వంటి సామగ్రితో కూడిన కిట్స్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కాసాని సుధాకర్ ముదిరాజ్, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీ కుమారి, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సురేంద్ర కుమార్ యాదవ్, ఎన్ ఎం ఎస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల విషయంలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి నియోజక వర్గం లో అభివృద్ధి పనుల విషయం లో ఎక్కడా ఆలసత్వం వహించకుండా, అవసరమైన నిధులను రాబట్టి పూర్తి చేసేందుకు తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గ శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోర్తు తో కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి, తో కలసి గురువారం సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్, ఉపేందర్ రెడ్డి, జి. కె. హన్మంతా రావు, రాము యాదవ్, జగదీష్ గౌడ్, వెంకన్న, పరమేష్, డోలి రమేష్, మల్లేష్ గౌడ్, కరం చందు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆల్వాల్ లోనే ఏర్పాటు చేయాలి

### డిప్యూటీ తహసీల్దార్కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : భూములు, ఇతర రిజిస్ట్రేషన్లు, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సేవలు ఆల్వాల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు వల్లభనేని నగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆల్వాల్ కు తరలించాలని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో దండుగుల వెంకటేష్, మల్లికార్జున్ గౌడ్, శేఖర్, రవి, కిరణ్, అజయ్ రెడ్డి,, నిమ్మ కృష్ణా రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, మురళి, గోపి, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రదీప్, గణేష్, నగేష్ గౌడ్, పర్వతాలు, అజిత్ సాయి, వీణ గౌడ్, పద్మిని, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష



మాదాపూర్,మేజర్ న్యూస్ : కూతుళ్ళపై లైంగిక దాడికి పాల్పడిన పినతండ్రికి 20 ఏండ్ల జైలు శిక్షను విధిస్తు రాజేంద్రనగర్ ప్రత్యేక పోక్సో కోర్టు గురువారం తీర్పునిచ్చింది. నల్లగండ్ల ఫ్లైఓవర్ సమీపంలో నివసించే నల్లొల్ల నర్సింహులు (45), స్థానికంగా లేబర్ గా పని చేస్తు కుటుంబంతో కలిసి జీవిస్తుండేవాడు. నర్సింహులు తన రెండవ భార్య ఇద్దరు కూతుళ్ళు, కొడుకుతో కలిసి ఉంటూ, తరచు భార్యతో గొడవపడే వాడు. ఇదే క్రమంలో భార్య ఇంటి నుంచి వెళ్ళిపోగా, నర్సింలు తన పెద్ద కూతురును తీసుకుని భార్యను వెతకడానికి వెళ్ళాడు. రెండు రోజుల తర్వాత తిరిగిరాగ, బాలిక మోహంపై గాయాలను గమనించిన స్థానికులు అసలు విషయం తెలుసుకుని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నర్సింలు తరచు కూతుళ్ళపై లైంగిక దాడికి పాల్పడుతూ, విషయం బయటకు చెబితే బాలుడిని చంపేస్తానంటూ బెదిరించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసుల విచారణ అనంతరం గురువారం రాజేంద్రనగర్ పోక్సో ప్రత్యేక కోర్టులో 20 ఏండ్ల జైలు శిక్షను విధించడంతో పాటు రూ. 5వేల జరిమానను విధించినట్లు చందానగర్ పోలీసులు తెలిపారు. దీంతో పాటుగా బాధిత బాలికలకు 5 లక్షల పరిహారాన్ని, బాలుడికి రూ. 50వేలను అందజేయాల్సిందిగా తీర్పునిచ్చినట్లు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ బోనాల నిధులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :బోనాల పండుగ నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు హస్తినాపురం డివిజన్ పరిధిలోని దేవాలయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి తెలిపారు . హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు దేవాలయం అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు బోనాల చెక్కుల కోసం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కార్యాలయంలో సంబంధిత పత్రాలు అందజేయాలని తెలిపారు.మీ యొక్క కాలనీ నందు ఉన్న దేవాలయం లెటర్ ప్యాడ్ మీద అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ రంగారెడ్డి జిల్లా అని రాసి దేవాలయం అభివృద్ధి కోసం అని లిఖించి , వాటితోపాటు గతంలో వచ్చిన నిధులు తెలుపుతూ ప్రస్తుతం అవసరమయ్యే నిధులను తెలపాలని, ఆలయానికి సంబంధించిన బ్యాంక్ పాస్ బుక్ వివరాలు మూడు జిరాక్స్ కాఫీలు(కలర్) పొందుపరచాలని వాటితో పాటు కాలనీ అధ్యక్షులు ,సెక్రెటరీ ఆధార్ కార్డులు మరియు ఆలయ ఫోటోలు జత చేసి ఈనెల 30 వరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమర్పించాలని అంతోజు పేర్కొన్నారు.

### అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ హరి రవీంద్రనాథ్

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ హరి రవీంద్రనాథ్ పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరి రవీంద్రనాథ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ రవీంద్రనాథ్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ పురస్కారం లభించడమే కాకుండా గణితశాస్త్రంలోనూ ప్రమోషన్ పొందారని అన్నారు. ఘట్కేసర్ బాలికల పాఠశాలలో మంచి అభ్యున్నతిని కల్పించి బాలికల విద్యాభివృద్ధిలో తోడ్పడ్డారని అన్నారు. నియోజకవర్గంలోని బహదూర్ పల్లి పాఠశాలలో 10 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందుతున్నందుకు ఎంతగానో ఆనందంగా ఉందని తెలిపారు. పదవి విరమణ అనేది వయసుకు మాత్రమేనని బాలికల విద్యా అభ్యున్నతి కోసం కృషిచేయాలని మీ సంకల్పానికి కాదన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు మైసికారి సునీత వెంకటేష్, సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, శ్యామ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీలు అందక మూతపడుతున్న పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎంఎస్ఎంఈ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతల డిమాండ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సకాలంలో సబ్సిడీలు విడుదల కాక మూతపడుతున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎస్ఎంఈ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి ప్రవీణ్, ఉపాధ్యక్షులు సురేష్, ప్రశాంత్, వేణుగోపాల్ తో కలిసి గౌరవ సలహాదారులు గొల్లపల్లి దయానందరావు ,రాష్ట్ర అధ్యక్షులు డానియల్ మందాల మాట్లాడారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 70 వేల పరిశ్రమలలో 20 వేల పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. వీటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహము బ్యాంకుల సహకారం కొరవడిందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ ల చిరు వ్యాపారులు, చిన్న పరిశ్రమలు, వాహనాలు గత పది ఏళ్లుగా తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని చెప్పారు. దీనికి కారణం గత ముఖ్యమంత్రి ,పరిశ్రమల శాఖ మంత్రుల అసమర్థతే కారణమని వెల్లడించారు. 2023 ఏప్రిల్ 3న జీవో నెంబర్ 31/1/2023/16 25 64 7/ ఎఫ్ డీ ప్రకారం రూ. 274 కోట్లు, 2023 అక్టోబర్ 12న జీవో నెంబర్ 39/1/2023/578300/ ఎఫ్ డి ప్రకారం రూ. 200 కోట్లు రిలీజ్ చేసిన ఇంతవరకు అర్హులకు అందలేదని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ చేసినా ప్రస్తుతం అవి అంబానీ ,ఆధాని వంటి సంపన్నుల వశం అవుతున్నాయి తప్ప పేదలకు ఉపయోగపడటం లేదని ఆవేదన చెందారు. ప్రభుత్వాల సహకారం లేకపోవడంతో విద్యావంతులు ఇతర దేశాలకు తరలిపోతున్నారని చెప్పారు. రాష్ట్రములోని నిరుద్యోగుల జీవితాలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. బ్యాంకులు, అగ్రవర్ణ రాజకీయ నాయకులు బలహీన వర్గాల వారిని పారి శ్రామికంగా ఎదగకుండా అణగ తొక్కుతున్నారని ధ్వజమెత్తారు పరి శ్రమలకు ఇప్పటివరకు రూ.5000 కోట్ల సబ్సిడీలు అందాలని అన్నారు. కనుక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కులు స్పందించి వెంటనే చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డీఎస్సీ పోస్ట్ పోన్ చేసి 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలి

**తెలంగాణ ప్రభుత్వం డీఎస్సీని మూడు నెలలు పోస్ట్ పోన్ చేసి,25వేల పోస్టులతో డీఎస్సీ ప్రకటించాలి: ఓయూ జేఏసీ చైర్మన్ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్ షుఖ్ నగర్ చౌరస్తాలో డీఎస్సీ అభ్యర్థుల తో కలసి ఓయూ జేఏసీ చైర్మెన్ సురేష్ యాదవ్ ప్రభుత్వం మొండి వైఖరికి నిరసన ప్రదర్శన చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి, మెగా డీస్సీ వేస్తామని విద్యార్థి నిరుద్యోగులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి కేసీఆర్ దారిలోనే ఈ ప్రభుత్వం కూడా వెళుతుందని విమర్శించారు.డీస్సీ కి ప్రిపరేషన్ టైం ఇవ్వకుండా వరసగా పరీక్షల షెడ్యూల్ చేస్తూ విద్యార్థులను గందరగోళం కు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం కేటాయించి మెగా డీఎస్సీ ప్రకటన చేసే వరకు ఆందోళన కొనసాగుతదని తెలిపారు.మెగా డీస్సీ కోసమే ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నమని,ఉద్యోగాల కోసమే బీఆర్ఎస్ ను గద్దె దింపిన మాకు ఈ ప్రభుత్వం అదే తీరున వ్యవహరిస్తే కాంగ్రెస్ కు కూడా గద్దె దిగడం ఖాయమని హెచ్చరించారు.

# బిగ్ బాస్ ఓటీటీ త్రీలో తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు

**- ఈ షోకు అనిల్ కపూర్ హోస్ట్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'బిగ్ బాస్' ఈ షో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేదు. ఏ భాషలోనైనా సూపర్ హిట్టే. అయితే, బిగ్ బాస్ ఓటీటీ త్రీ ఇప్పుడు హిందీలో వస్తుంది. ఈ షోను అనిల్ కపూర్ హోస్ట్ చేస్తున్నారు. ఈ షోలోకి తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. అభి మా నులను, వీక్షకులను ఉర్రూతలూగిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అబ్బుంˇపరిచారు. ఇది జియో సినిమాలో ప్రసారం అవు తుంది. అయితే, స్టార్ ప్లస్లో 'మెహందీ హై రచ్నే వాలీ', పాపులర్ సిరీస్ 'ఇమ్లీ' వంటి టెలివిజన్ డ్రామాలలో తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు. టెలివిజన్లో బహుముఖ పాత్రలతో ఎంతో మంది అభిమానుల ఫాలోయింగ్తో సాయి కేతన్ రావు బిగ్ బాస్ హౌస్లో తన సత్తా చాటేందుకు సిద్ధమ య్యారు. డ్యాన్స్, నటనతో పాటు వినోదం పంచడంలో కూడా దిట్టే. ఉత్సాహం, సానుకూల దృక్పథంతో బిగ్ బాస్ హౌస్ సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.

మెహందీ హై రచనావాలీ, చష్నీ, ఇమ్లీలలో ఆకర్షణీయమైన పాత్రల ద్వారా మిలియన్ల మంది టీవీ సీరియల్ ప్రేక్షకుల హృదయాలను గెలుచు కున్నారు. ఈ సందర్భంగా సాయి కేతన్ రావు మాట్లాడుతూ దేశ, విదేశాలలో చాలా మంది అభిమానులు ఉన్నారన్నారు. బిగ్ బాస్ ఓటీటీ 3 హౌస్లో సహజంగా ఉంటానన్నారు. అందరితో స్నేహం చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. టీవీలో నా మూడు షోలు ప్రేక్షకులను బాగా ఆకర్షించాయన్నారు. టీఆర్పీలు అగ్రస్థానానికి చేరుకున్నాయన్నారు.ఆ విజయాలు తర్వాత నా అభిమానులను ఆశ్చర్యపరిచేందుకు, సంతృప్తి పరచడానికి ఏదో ఒకటి చేయాలనుకున్నానని తెలిపారు. బిగ్ బాస్లోకి నా ప్రవేశం, నేను పోషించే పాత్రలకు భిన్నంగా ఉంటుందన్నారు. సాయి కేతన్రావు ఎలా ఉంటాడో స్వయంగా



చూస్తారన్నారు. నా సహజసిద్ధమైన ప్రతిభను ప్రద ర్శించాలని ఆశపడు తున్నానని చెప్పారు. విభిన్నమైన ప్రేక్షకులను చేరుకునేందుకు బిగ్ బాస్ కంటే మెరుగైన వేదిక మరొకటి లేదన్నారు. నేను పోషించిన పాత్రలను అధిగమించి, అసలైన సాయి కేతన్రావు బలంగా రావడానికి ఒక అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు.

# బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనాని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మల్లంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనానీ గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దైనందిక జీవితంలో క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదస్ వెంకటేష్, 130 డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రంజిత్, భరత్, సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీనగర్ డివిజన్ లోని వి.వి.గిరినగర్ కమ్యూనిటీ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్ మరియు నివి ఫౌండేషన్ వారి సౌజన్యంతో కుట్టు శిక్షణ ప్రారంభ మైంది. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ సహకరిస్తున్నారు.మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం లో ఇప్పటి వరకు రెండు బ్యాచులుగా మహిళలు శిక్షణ పూర్తి చేసుకొని మూడవ బ్యాచ్ శిక్షణ ప్రారంభించింది.గురువారం కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ శిక్షణ ను ప్రారంభించారు.

# హైమాస్ లైట్స్ ప్రారంభించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో మహంకాళి తోట, హరిజనవాడ నావజీవన జ్యోతి సంఘం వద్ద గురువారం హైమాస్ లైట్స్ ప్రారంభించిన వంగా మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏ.ఈ. జగన్నాథ్, సూపర్వైజర్ హనుమంత్, భిక్షం, బిజెపి సీనియర్ నాయకులు యోగిరాజ్, శ్రీనివాస్ రాంపురం, గాజుల శేఖర్, మరియు నావజీవన జ్యోతి సంఘం బస్తీ వాసులు కట్ట వెంకటేష్, తోకటి కిరణ్, గడ్డం యాదయ్య, పోల్దాస్, లక్ష్మణ్, చిత్రపల్లి బాలరాజ్, పాశం సందయ్య, పోల్ దాస్, రాజు, మధుసూదన్ చిత్రపల్లి, దుర్గాప్రసాద్, నాగిళ్ల, సుధాకర్, మహంకాళి తోట బస్తీ వాసులు వెంకటేష్, చంద్రశేఖర్, రాజు, శ్రీశైలం, వినీష్, రాజు సింగ్, తదితరులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

▸▸ విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్ ▸▸ నేడు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీల ఇళ్ళ ముట్టడి కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నీట్ పరీక్ష సమస్యపై దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్యపు వైఖరిని,నీట్ విద్యార్థుల సమస్యలపై ఇప్పటివరకు మాట్లాడని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ ఎంపీల తీరును నిరసిస్తూ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్ ను బల్మూరి వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడుతూ..శుక్రవార రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నీట్ బాధిత విద్యార్థులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం నశించాలని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు గా బీజేపీ హయాంలోనే టెస్టింగ్ ఏజెన్సీ లు పరీక్ష నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారని,వాటి మూలంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం గా మారిందన్నారు. నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు నీట్ సమస్య పరిష్కారం కోరుతూ అపాయింట్మెంట్ కోరనున్నామని, వారు సానుకూలంగా స్పందించి ప్రతినిధి బృందంను ఆహ్వానిస్తారని వేచి చూస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నేతలు....

బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ, ఎన్ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు), కల్లూరు.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్ (ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), మూర్తి (ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి), డి. రామ కృష్ణ, మహేష్ (పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు), ఎండీ. జావీద్ (డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), కె.ఎస్.ప్రదీప్ (పి.వై.ఎల్.రాష్ట్ర అధ్యక్షుడు),

## ఫ్లూ వ్యాక్సినేషన్ - వర్షాకాలంలో అవసరమైన రక్షణ కవచం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కాలం సమీపిస్తున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం అత్యవసరం. పెరిగిన జనాభా సాంద్రత మరియు ఫ్లూ వ్యాప్తికి సంభావ్యత కారణంగా హైదరాబాద్ వంటి పట్టణ కేంద్రాలు ఈ కాలంలో అధిక ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నుండి ఇటీవలి డేటా వర్షాకాలంలో ఫ్లూ కేసుల పెరుగుదలను సూచిస్తుంది అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, చిల్డ్రన్ డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్, అన్నారు ఇది ఆసుపత్రిలో చేరడం మరియు సమస్యల పెరుగుదలకు దారితీస్తుంది. ఫ్లూ వ్యాక్సినేషన్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌లకు వ్యతిరేకంగా కీలకమైన నివారణ చర్యగా నిలుస్తుంది. రుతుపవనాల ప్రారంభానికి ముందే టీకాలు వేయడం ద్వారా, వ్యక్తులు ఫ్లూ మరియు దాని సంబంధిత సమస్యలను సంక్రమించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. హైదరాబాద్‌లో, ఆరోగ్య అధికారులు వివిధ జనాభాను లక్ష్యంగా చేసుకుని ఫ్లూ వ్యాక్సినేషన్ ప్రచారాలను ముమ్మరం చేశారు, ఫలితంగా టీకా కవరేజీ మెచ్చుకోదగిన స్థాయిలో పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఇటీవలి గణాంకాల ప్రకారం, ఫ్లూ వ్యాక్సినేషన్ కవరేజ్ గత సంవత్సరంలోనే 20 శాతం పెరిగింది, అర్హులైన జనాభాలో రికార్డు స్థాయిలో 65 శాతానికి చేరుకుంది. మహిళలు మరియు పిల్లల కోసం అంకురా హాస్పిటల్‌లో, హాని కలిగించే జనాభాను, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలను రక్షించడంలో ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క కీలక పాత్రను మేము నొక్కిచెప్పాము. ఈ సమూహాలలో ఫ్లూ రోగనిరోధక శక్తిని నిర్ధారించడం అనారోగ్యం సంభవనీయతను తగ్గించడమే కాకుండా వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణ వనరులపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అదనంగా, విస్తృతమైన టీకా ప్రయత్నాలు కమ్యూనిటీ స్థితిస్థాపకతను నిర్మించడానికి దోహదం చేస్తాయి, కుటుంబాలు మరియు సంఘాలలో ఫ్లూ వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం.ముగింపులో, హైదరాబాద్ వర్షాకాలం కోసం సిద్ధమవుతున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం అనేది కీలకమైన ప్రజారోగ్య చర్యగా ఉద్భవించింది. విస్తృతంగా వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహించడం మరియు దాని ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ద్వారా, హైదరాబాద్ కాలానుగుణ ఫ్లూని సమర్థవంతంగా ఎదుర్కోగలదు మరియు దాని నివాసితుల శ్రేయస్సును నిలబెట్టగలదు. ఈ వర్షాకాలంలో ఆరోగ్యవంతమైన మరియు స్థితిస్థాపకంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మన ప్రయత్నాలలో ఐక్యంగా ఉందాం.

# ప్రజా అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఆనకట్టలాంటి అండర్ పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దు

### జిహెచ్ఎంసి కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిజయవాడ జాతీయ రహదారి రోడ్డు అభివృద్ధిలో భాగంగా వనస్థలిపురం పనామా చౌరస్తా దుర్గా విలాస్ హోటల్ నుండి ఆటోనగర్ వరకు నిర్మిస్తున్న అండర్ పాస్ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్, మన్సూరాబాద్ కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి బిజెపి నాయకులతో కలిసి అడ్డకున్నారు. విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా అండర్ పాస్ రోడ్డుకు సంబందించిన పూర్తి వివరాలు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రజలకు వివరించిన తర్వాతనే పనులు చేపట్టాటలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులను డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధి అయిన ఈ ప్రాంతంలో పిల్లర్లతో కూడినటువంటి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని మట్టితో కూడిన ఎత్తయిన రోడ్డుకు ఇరువైపులా ప్రహరీ నిర్మాణం వల్ల వ్యాపారాలకు అంతరాయం, కాలనీలకు కనెక్టివిటి రోడ్లు లేక పోతె ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజల అభిప్రాయాలను ఆర్ అండ్ బి శాఖ అధికారులు పరిగణలోకి తీసుకోవాలని ప్రజలకు ఈ ప్రాజెక్టుకు సంబందించిన పూర్తి వివరాలు తెలపాల్సిన అవసరం ఉందని లేదంటే పనులు అడ్డుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, బిజెపి ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నూతి శ్రీనివాస్, తడకమళ్ల విజయ్‌కుమార్, బండారి భాస్కర్, మునగాల హరీష్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ఎల్లారెడ్డి, కవతారెడ్డి, కడారి యాదగిరి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడును సత్కరించిన బీజేపీ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఉత్తమ పోలీస్ సేవ పథకం పొందిన ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడు ను ఆల్వాల్ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్లాక్ స్టేషన్ లో షాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో దండుగుల వెంకటేష్, గోపి, రవి, కిరణ్, దేవయ్య, మురళి, ఆనంద్, మల్లీ కార్జున్ యాదవ్, అజిత్, సాయి, ప్రదీయో, సుదర్శన్, పద్మిను పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

# గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గండ్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది..క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితా లో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటం తో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్?, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్? జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

## బిఆర్ అంబేద్కర్ సమకాలికుడు బొజ్జా తారకం

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య



హిమాయత్‌నగర్,మేజర్ న్యూస్ : పీడిత ప్రజల గొంతుక, హక్కుల దిక్సూచి బీఆర్.అంబేద్కర్ సమకాలీకుడు బొజ్జ తారకం అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య కొనియాడారు. న్యాయవాదిగా, హక్కుల కార్యకర్తగా, రచయితగా ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బొజ్జ తారకం ట్రస్ట్ ఆధ్వర్యంలో బొజ్జ తారకం 85వ జయంతి సందర్భంగా ఆయన తెలుగులో అనువదించిన బుద్దుని ప్రవచకం, బొజ్జా తారకం వ్యాసాలు ఆయన సతీమణి డాక్టర్ బి.విజయభారతి రచించిన స్వతంత్ర భారత దేశం స్త్రీలకు గుప్పెడు దూళినే మిగిలిందా వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ జి.చంద్రయ్య మాట్లాడుతూ బొజ్జ తారకంను గురువుగా భావించానని, ఆయన చేసిన రచనలు నేడు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఆయన రచనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. సమస్యల పరిష్కారంలో, అత్యాచారాలను ఎదురించడంలో బొజ్జ తారకం నేటికి ఆదర్శమన్నారు. మానవ హక్కులను పరిరక్షించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి కొండవీటి సత్యవతి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడానికి బొజ్జ తారకం ఎంతో కృషి చేశారని, ఆయన సతీమణి డాక్టర్ విజయభారతి తన రచనల ద్వారా మహిళలను చైతన్యవంతం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డాక్టర్ శిఖామణి అధ్యకత వహించగా ప్రొఫెసర్ జి.సత్యనారాయణ, ప్రొఫెసర్ రాణి, మాజీ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ, బొజ్జ తారకం ట్రస్ట్ ప్రతినిధి గనుమల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జ తారకం సతీమణి డాక్టర్ విజయభారతిని జస్టిస్ జి.చంద్రయ్య శాలువతో సత్కరించారు.

### నోటు పుస్తకాలు పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గం లోని హిమాయత్ నగర్ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 14 లో గల పి ఆర్ విద్యాలయ గవర్నమెంట్ స్కూల్ లో పి జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్) కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు, అధ్యాపకుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జులాల గారు (ఖైరతాబాద్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్),దిలీప్ రాజ్ రెడ్డి గారు, జావిద్ గారు, కమల గారు, ఫారుక్ గారు, శివ గారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సహకారంతో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహించాలి : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో,ప్రజలందరి సహకారంతో సికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకమైన శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాడ బోనాల జాతర ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేయాలని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల త్సువాల ఏర్పాట్లపై గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగ్కుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,జూలై,5వ తేదిలోపు నగరంలోని అన్ని దేవాలయాల్లో బోనాల పండుగ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై,21వ తేదిన అమ్మవారి బోనాలు,అమ్మవారి దర్శనం,జూలై,22వ తేదిన ఉదయం 9.00 గంటలకు రంగం,గజాధిరోహణ మహోత్సవం, అంబారిపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈసారి మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం ఉండడంతో,రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉండడంతో,అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. 1830వ సంవత్సరంనుంచి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిన మహంకాళి అమ్మవారికి ప్రతి సంవత్సరం బోనాలను భక్తులు సమర్పిస్తున్నారని ఆయన తెలిపారు. అమ్మవారి ఆశీర్వదంతో బోనాల పండుగను విజయవంతం అయ్యేలా ప్రజలందరి సహకారం కావాలని ఆయన కోరారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని,మహంకాళి బోనాలు అంటేనే హైదరాబాద సంస్కృతి, సాంప్రదయాలకు పెద్దపీఠ ఉంటుందని ఈసారి బోనాల ఉత్సావాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లను విడుదల చేసిందని ఆయన చెప్పారు. ఆలయ పరిసరాల్లో లైటింగ్,ఉత్సవాలు జరుగు రోజులపాటు నిరంతరం నీటి సరఫరా,విద్యుత్ ఏర్పాటుతోపాటు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటికోసం వాటర్ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్,4 హెల్త్ క్యాంపులు,శిక్షణ పొందిన పి.సి.ఆర్. బృందాలు,ప్రత్యేక అంబులెన్స్,ఫైర్ ఇంజన్స్,స్వాగత బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. లోపలకు,బయటికి గేట్లు,ఏమర్జెన్సీ గేట్లు,ప్రత్యేక క్రైమ్ టీమ్స్,మల్లి లెవెల్ పార్కింగ్ సదుపాయాలు,అంబారి విషయంలో ప్రత్యేక జాగత్రలు తీసుకోవాలని, ఊరేగింపు సమయంలో రోప్ పార్టీ ఏర్పాటుక్రైమ్ టీమ్స్,షీ టీమ్స్ ఏర్పాటు,500 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు,బోనాల పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర గవర్నర్‌ల ప్రొటోకాల్ వెహికిల్స్ తప్ప తమ వాహనాలనుకూడ దేవాయాలనికి దూరంగా ఆపి అమ్మవారిని దర్శించుకునేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. బోనాల ఏర్పాట్ల విషయంలో ఏవరైనా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే వారిమీద కఠిన చర్యలు త ప్పవని ఆయన హెచ్చరించారు. భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇవ్వాలని,ఏ సమస్య ఉన్న స్థానిక అధికారుల దృష్టికిక తీసుకురావాలని ఆయన చెప్పారు. అమ్మవారి బోనాల ఉత్సవాలు విజయవంతంగా జరగాలంటే స్థానికుల సహకారం పూర్తి ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా రూపొందించిన అమ్మవారి బోనాల పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్,కమీషనర్ హన్మంత్‌రావు,సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కోటా నీలిమ,మాజీ ఏమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్,దేవాలయ కమిటీ,ఇతర స్థానిక ముఖ్య నేతలు, పోలీసు,బల్దియా,ఆర్.అండ్ బి.,జలమండలి,విద్యుత్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టిన సంస్థకే కన్నం

**▸▸ కోట్ల విలువ గల జిహెచ్ఎంసి పార్కును ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పిన ఏసీపీ సంపత్ ▸▸ చార్జ్ తీసుకున్న 20 గంటల్లోనే కోట్ల రూపాయల విలువ చేసే పార్కు స్థలాన్ని కాపాడిన ఐపీఎస్ అధికారి రంగనాథ్**



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జూన్ 27: సర్కిల్ 18 జూబ్లీహిల్స్ ప్రాంతంలోని రోడ్ నెం 86 లోని జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పక్కనే లోటస్ పాండ్ లోని పార్కు స్థలాన్ని జూబ్లీహిల్స్ కు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి కబ్జాకు యత్నించాడు. పార్కు పక్కనే ఆయన ప్లాట్ ఉండడంతో పక్కనే ఉన్న పార్కు స్థలంలో పెద్ద పెద్ద వృక్షాలను చాటుమార్గంలో నరికివేసి చదును చేస్తున్నాడు. గత కొద్ది రోజుల క్రితం జిహెచ్ఎంసి గోడను, దానికి ఉన్న గ్రిల్స్ ను కూడా తొలగించి అందులో లారీలతో మట్టి పోయించి కబ్జాకు యత్నించాడు. ఈ తతంగం అంతా గత నెల రోజుల నుండి నడుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలోని కొంత మంది స్థానికులు పార్కు స్థలం కబ్జా అవుతుందని పలు మార్లు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపిన అటు పాపాన కూడా పోలేదు. అసలు విషయం ఏమిటంటే ఖైరతాబాద్ జోన్ లోని సర్కిల్ 18 లో సెక్షన్ ఆఫీసర్ లేక మూడు నెలలు అవుతుంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతం వీవీఐపి లది కాబట్టి అక్కడ నిర్మాణాలు జోరుగా జరుగుతుంటాయి. పై స్థాయి అధికారులు ఖైరతాబాద్ జోన్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో ఏసిపి సంపత్, మున్సిలు హారీఫ్, కుమార్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ పార్కు స్థలం కబ్జాకు ఈ ముగ్గురిదే బాధ్యత అంటూ పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పార్కు కబ్జా విషయం గురువారం పత్రికల్లో రావడంతో నూతనంగా ఛార్జ్ తీసుకున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ కమిషనర్ రంగనాథ్ హుటాహుటిన కబ్జా స్థలానికి చేరుకొని వెంటనే ఇక్కడ మరమ్మతులను ఆపాలని, పార్కు స్థలాన్ని యథావిధిగా ఉంచాలని క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎవరైనా పార్క్ స్థలాలు, జిహెచ్ఎంసి కి సంబంధించిన స్థలాలను ఆక్రమించి నట్లైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఆరోగ్య సంరక్షణలో నర్సింగ్ అధికారుల పాత్ర కీలకం

**- నర్సింగ్ అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి - టిజెఎస్ అధ్యక్షులు ప్రొ. కోదండరాం**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నర్సింగ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అనేక సమస్యలతో సతమతమౌతున్న నర్సింగ్ అధికారుల సమస్యల పరిష్కరానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తానని టిజెఎస్ అధ్యక్షులు ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. ఈ మేరకు నాంపల్లి, తెలుగు యూనివర్సిటీ, ఆడిటోరియం లో గురువారం తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్ పవ్వడి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శివ సాయి కృష్ణ స్వాగతం పలుకగా, ప్రొ. కోదండరాం ముఖ్యఅతిథిగా, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్, సంఘం సలహాదారు బి. వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక అథితులుగా పాల్గొన్నారు. ఈ సదస్సునుద్దేశించి ప్రొ. కోదండరాం మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం నర్సింగ్ అధికారుల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని అన్నారు. నర్సింగ్ ఉద్యోగుల బదిలీలలో స్థానికత పాటించలేదని, డీఏ, పిఆర్సి పెంపును పట్టించుకోలేదని చెప్పారు. ఆసుపత్రులలో కనీసం నర్సింగ్ ఉద్యోగులకు దుస్తులు మార్చుకునే గది, త్రాగు నీరు, వాష్‌రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నర్సింగ్ అధికారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు ముఖ్యంగా జి.ఓ.నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన నర్సింగ్ ఉద్యోగులకు న్యాయం మరియు జాతీయ వైద్య మండలి నిబంధనల మేరకు ప్రతి 100 పడకల ఆసుపత్రిలో 5 మంది హెడ్ నర్సుల నియామకానికి సంబంధించి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని ప్రొ. కోదండరాం హామీ ఇచ్చారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ ... నర్సింగ్ వృత్తి ఒక కళ మరియు సైన్స్ అలాగే మానవతా సేవ అని, అనారోగ్యం నుండి కోలుకోవడానికి మరియు సరైన ఆరోగ్యం మరియు జీవన నాణ్యతను నిర్వహించడానికి ప్రజలకు సహాయపడుతుందని తెలిపారు. అవసరమైన వైద్య సేవలను అందించే ఆరోగ్య సంరక్షణ అధికారుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి "ఆరోగ్యకరమైన తెలంగాణ" నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 7,000 మంది నర్సింగ్ అధికారులను నియమించిందని గుర్తు చేసారు. సంఘం ఐక్యతతో ఉంటేనే హక్కులు సాదించబడుతాయని, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలైన నర్సింగ్ అధికారులు సమస్యలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను కలసి పరిష్కరానికి కృషి చేస్తానని వై. నాగన్న గౌడ్ చెప్పారు. ఈ సదస్సులో తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. కవిత, ఉపాధ్యక్షులు ఎస్. సుజీవన్, కె. విజయేశ్కాంత్, ఈ. స్వాతి, సహాయ కార్యదర్శులు ఎండి. సలావుద్దీన్, కె. రామ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులు జి. నరేంద్ర రాజన్, కె. వినోద్, కోశాధికారి జి. నరేష్, నేతలు రాజేందర్ రెడ్డి, నంద కుమార్, మొగిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జులై 20న గీతం 15వ స్నాతకోత్సవం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) జులై 20, 2024న (శనివారం) నిర్వహించనున్నట్టు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ వెల్లడించారు.గీతం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యుమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను 2023-24 విద్యా సంవత్సరం నాటికి పూర్తిచేసిన విద్యార్థులు, డిగ్రీలు పొందడానికి అర్హులని, అందుకోసం జులై 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం గీతం వెబ్సైట్ www.gitam.edu ను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.



# పీవీఆర్ ఐనాక్స్ వారి 4కె లేజర్ సినిమా

## హైటెక్ సిటీ వాసులకు అత్యాధునిక టెక్నాలజీతో హైటెక్ సినిమా అనుభవం



హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద, అత్యంత ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ అయిన పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ అన్ని ఆడిటోరియంలలో ఆల్ 4 కె లేజర్ ప్రొజెక్షన్ తో హైదరాబాద్ లో తన కొత్త 4-స్క్రీన్ సినిమాను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రిజమ్ మాల్ లో ఉన్న ఈ అత్యాధునిక థియేటర్ గచ్చిబౌలి ప్రాంత సినీప్రియులకు విస్తృతమైన సౌకర్యాలతో అసమానమైన సినిమా అనుభూతిని అందిస్తుంది.

హైదరాబాద్ నగరంలో పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ వారికి 17 ప్రాపర్టీస్‌లో 97 స్క్రీన్లు ఉన్నాయి. అదే తెలంగాణలో అయితే 20 ప్రాపర్టీస్‌లో 110 స్క్రీన్లు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో మొత్తం 102 ప్రాపర్టీస్‌లో 579 స్క్రీన్లతో తన పట్టును నిరూపిస్తోంది. దీన్ని ఈ కొత్త థియేటర్ మరింత బలోపేతం చేయనుంది. హైదరాబాద్ నగరంలోని సుసంపన్నమైన ఐటీ ప్రాంతమైన హైటెక్ సిటీకి కేవలం 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీవీఆర్ ఐనాక్స్ ప్రిజం సాంకేతిక నిపుణులు, సమీపంలోని హైరైజ్ భవనాల నివాసితులు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల విద్యార్థుల కు సులభంగా అందుబాటులో ఉంది. సెలబ్రిటీలతో సహా 950 మంది ప్రేక్షకుల సీటింగ్ కెపాసిటీతో, ఈ కొత్త థియేటర్ అద్భుతమైన,మెరుగైన సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి ఉత్తమమైన థియేట్రికల్ టెక్నాలజీని కలిగి ఉంది. ఇందులో 4కె లేజర్ ప్రొజెక్షన్, అడ్వాన్స్ డ్ డాల్బీ ఏటీఎంఓఎస్ ఇమ్మర్సివ్ సరౌండ్ సౌండ్, నెక్స్ట్ జెన్ 3డీ సిస్టమ్ ఉన్నాయి. ఈ కొత్త థియేటర్ గురించి ప్రకటన చేస్తూ, పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజిలి ఇలా అన్నారు..“గచ్చిబౌలి ప్రాంతం సౌకర్యం,కనెక్టివిటీ,సౌలభ్యానికి గమ్యస్థానం. చార్మినార్ కొలువుదీరిన ఈ అద్భుతమైన నగరానికి కొత్త వినోద మైలురాయిని జోడించడం మాకు చాలా సంతోషంగా ఉంది. పని చేసిన తర్వాత విశ్రాంతి తీసుకోవడానికి లేదా స్నేహితులు, కుటుంబ సభ్యులతో వారాంతపు విహారయాత్రను ఆస్వాదించడానికి పీవీఆర్ ఐనాక్స్ ప్రిజం సరైన గమ్యస్థానం. మా గచ్చిబౌలి మల్టీప్లెక్స్ ప్రారంభంతో, వెండితెర మాయాజాలం ద్వారా సినీ ప్రేమికులంతా ఒక్కతాటిపైకి రావడానికి,తమ అనుభవాలను పంచుకోవడానికి, శాశ్వత జ్ఞాపకాలను సృష్టించడానికి ఒక స్థలాన్ని సృష్టించాలని మేము ఆశిస్తున్నామన్నారు.

కొత్తగా లాంచ్ చేసిన ఈ థియేటర్‌లో అద్భుతమైన ఆకర్షణలు ఉన్నాయి. ఇందులో సినిమా మర్కండైజింగ్ కోసం రాబోయే షాప్-ఇన్-షాప్, ఫాయర్ వద్ద హైడ్రోపోనిక్స్ డిస్ ప్లే, ఫ్రైడే నైట్ స్పెషల్ ‘ఓల్డ్ ఈజ్ గోల్డ్’ తెలుగు కరావోకే ఉన్నాయి. ఈ థియేటర్‌లో అద్భుతమైన ఆర్ట్ డెకో-ప్రేరేపిత లాబీ ఉంది. బోల్డ్ జామెట్రిక్ పాటర్న్‌లు, స్లీక్ ఫినిష్‌లు, ఎంతో ఆలోచనాత్మకంగా ఉంచిన పెండెంట్ సీలింగ్ లైట్లు, సొగసైన.. ఇంకా ఆహ్వానించదగిన స్థలాన్ని సృష్టిస్తాయి. ఇక్కడ ఉన్న పలు రకాల ఆహార ఔట్‌లెట్‌లు విభిన్న అభిరుచులను తీరుస్తాయి, పూర్తి వినోద అనుభవాన్ని అందిస్తాయి.

ఈ సందర్భంగా పీవీఆర్ ఐనాక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ బిజిలీ మాట్లాడుతూ “గచ్చిబౌలి ప్రాంతం మంచి ఆవిష్కరణలకు, ఎనర్జీకి అద్భుతమైన కేంద్రం. ఇలాంటి ప్రాంతానికి పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ నుంచి ఇప్పటివరకు ఎక్కడా లేని అద్భుతమైన సినిమా అనుభవాన్ని తీసుకొస్తున్నందుకు ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. మా కొత్త ఐనాక్స్ ప్రిజం మాల్ మల్టీప్లెక్స్‌తో, మేం కేవలం అత్యాధునిక 4కె లేజర్ ప్రొజెక్షన్, ప్లష్ కంఫర్ట్ ఇవ్వడం మాత్రమే కాదు.. ఇంకా ఎంటర్‌టైన్‌మెంట్, లైఫ్‌స్టైల్ అద్భుతమైన కలబోతగా ఉండే ఒక వైబ్రెంట్ స్పేస్ సృష్టిస్తున్నాం. ఈ కొత్త థియేటర్ సినిమా ప్రేమికులు ఎంతగానో కోరుకునే గమ్యం అవుతుందని, సినిమా అనుభవాన్ని పునర్నిర్వచిస్తామనే పీవీఆర్ ఐనాక్స్ వారి నిబద్ధతకు ఒక నిదర్శనంగా ఉంటుందని విశ్వాసంతో ఉన్నాం” అని తెలిపారు.

# ‘మంథన్’ విద్యార్థుల ఔదార్యం

## - ప్రభుత్వ పాఠశాలలో తరగతుల నిర్వహణ - గ్రంథాలయ ఏర్పాటుకు పుస్తకాల అందజేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: ‘మంథన్’ విద్యార్థులు ఔదార్యం ప్రదర్శించారు. ఒక వైపు విద్యనభ్యసిస్తూ.. ఇంకోవైపు సేవా భావంతో అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలోని కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రాజెక్ట్ ప్రజ్ఞా పేరుతో విద్యా వ్యాప్తి కార్యక్రమం చేపట్టారు. కేంబ్రిడ్జ్ బోర్డులోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పది మంది, ఉపాధ్యాయులు ఐదుగురు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, సైన్స్, గణితం, శారీరక విద్య (పీఈ) బోధనపై దృష్టి సారించారు. బోధన అంచనా కోసం ప్రీ, పోస్ట్ సెషన్ పరీక్షలు కూడా నిర్వహించారు.

ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థుల కోసం స్టేషనరీ కిట్‌లు, నోట్‌బుక్‌లు, బోధనా సామగ్రి విరాళంగా అందించారు. విద్యార్థులలో పఠనాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యంగా గ్రంథాలయం కోసం వివిధ సబ్జెక్టులు, జానర్‌లలో అనేక పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు, సిబ్బందికి శానిటైజర్లు, ఇతర పరిశుభ్రత ఉత్పత్తులు పంపిణీ చేశారు.

‘ఎడ్యుకేషన్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం నాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. గ్రౌండ్ లెవెల్‌లో పని చేయడం, పిల్లల చదువుకు సహకరించడం నాకు గొప్ప అనుభవం. ఈ సేవలో భాగమైనందుకు సంతోషిస్తున్నాను’ అని మంథన్ విద్యార్థి చెప్పారు.

‘విద్యార్థులు సామాజిక సేవలో చురుకుగా ఉండటం గర్వంగా ఉంది. మంథన్ స్కూల్ ఎప్పుడూ వాస్తవిక అనుభవానికి ప్రాధాన్యత ఇస్తుంది. తరగతి గదికి మించి నేర్చుకోవడంపై నమ్మకం ఉంచాం. విద్యార్థులు ఈ రంగంలో ఆసక్తిని పెంపొందించుకొని, దీనిని తమ వృత్తిగా స్వీకరించే అవకాశం కూడా ఉంటుంది’ అని వాలంటీర్ టీచర్ చెప్పారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఐఎస్పీ మద్దతుతో దీనిని చేపట్టామన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం,



సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించడం మాకెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మంథన్ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనమని, సాధ్యమైనంత వరకు సహకరించమని ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. ప్రతి బిడ్డ మన దేశ భవిష్యత్తు అని మనం గుర్తించాలన్నారు. సమాజానికి అర్థమైన పౌరులుగా మారడానికి ప్రతి ఒక్కరికీ న్యాయమైన అవకాశం ఉండేలా చూడటం మన కర్తవ్యమని పేర్కొన్నారు.



## ఆమనగల్లు నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 27): ఆమనగల్లు మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పి. శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్.ఐగా పనిచేసిన బలరాంనాయక్ హైద్రాబాద్ కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డుకాలనీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో కెపిహెచ్‌బి పిఎస్ నుండి శ్రీనివాసులు ఆమనగల్లుకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 27): బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాఘువేందర్ నగర్ కాలనీలో ఉన్న లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ దాని ఆవశ్యకత గురించి చిన్నారులకు వివరిస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణం యొక్క ఆవశ్యకతను మరియు కాలుష్యం పైన అవగాహనను తెలియజేశారు. లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుత సమాజంలో పచ్చదనం మరియు పర్యావరణం యొక్క ఆవశ్యకతను కాలుష్యం తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సహకారం అందిస్తా

## -కందవాడ ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేసిన కృష్ణాగౌడ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) ఃవిద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని బీజేపీమండల ఉపాధ్యక్షులు, న్యాయవాది కృష్ణాగౌడ్ అన్నారు. మండల పరిధిలోని కందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం ప్రింటర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కందవాడ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తగినంత సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. పాఠశాలకు ప్రింటర్ అందజేసిన కృష్ణగౌడ్‌ను ప్రధానోపాధ్యాయులు లోవ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బోగం నరేందర్, దర్శన్‌గౌడ్, విజయ్‌కుమార్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## బ్యాలెట్ బాక్సులను తొలగించాలి : మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : గత నాలుగు సంవత్సరాలుగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో బ్యాలెట్ బాక్సులను భద్రపరచకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను నార్సింగి మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయబాబులతో కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాలుగా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తున్నారన్నారు. గతంలో ఈ విషయంపై అధికారులను కలిసి వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ వారంలోగా బ్యాలెట్ బాక్సులను తీయిస్తామని తెలిపినట్లు వివరించారు.